
RNI NO : TELTEL/2023/88524

మెదక్ టుడే

దిన పత్రిక




ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 254
శనివారం, ఆగస్టు 29, 2026 , పేజీలు - 4 వెల : 2/-

## రేవంత్ రెడ్డి నివాసానికి
# మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్, ఆగస్టు 28:** సీఎం రేవంత్ రెడ్డితో మంత్రి కొండా సురేఖ భేటీ అయ్యారు. రక్షా బంధన్ సందర్భంగా ముఖ్యమంత్రికి ఆమె రాఖీ కట్టారు. ఆ తర్వాత ఆమె తన కూతురు సు స్మిత వ్యాఖ్యలపై ప్రత్యేకంగా చర్చిం చినట్టు తెలుస్తోంది.పరకాల ఎపిసోడ్ తరు వాత మొదటిసారి సీఎం నివాసానికి వెళ్లారు సురేఖ. దీంతో ఈ భేటీపై రాజకీయ వర్గాల చర్చలు జోరందుకున్నాయి. కొన్ని రోజు లుగా మౌనంగా ఉన్న సురేఖ.. ఏం మాట్లాడుతారో అనే ఆసక్తి నెలకొంది. రేవంత్ రెడ్డి లండన్ నుంచి వచ్చాక ఆయనతో చర్చిస్తానని ఆమె గతంలో చెప్పారు. అయితే.. ఈ చర్చ వివాదం సద్దుమణిగేలా చేస్తుందా లేదా సురేఖ రాజీనామాకు దారి తీస్తుందా.? అని పొలి టికల్ సర్కిల్స్‌లో ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

కొండా సురేఖ కుమార్తె సుస్మిత సీఎం రేవంత్‌పై చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాన్ని రేపిన సంగతి తెలిసిందే. కుమార్తె మాటలను ఖండించనందుకు సురేఖపై వేటు వేయాలని క్రమశిక్షణ కమిటీ రిపోర్ట్ కూడా ఇచ్చింది. అప్పుడే సురేఖ తన పదవికి రాజీనామా చేస్తారనే ప్రచారం సాగింది.

అయితే ఈ భేటీ తరువాత ఈ వివాదంపై ఓ క్లారిటీ రానుంది.

## డీలిమిటేషన్ బిల్లు పై
# కేంద్రం బిగ్ ప్లాన్



**న్యూఢిల్లీ :** జాతీయ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మోదీ 4.0 లక్ష్యంగా కీలక అడుగులు పడుతున్నాయి. కొత్త వ్యూ హాలు సిద్ధం చేస్తున్నారు. సమీక రణాలు వేగంగా మారుతున్న వేళ.. విపక్షాలు అలర్ట్ అవు తున్నాయి. మహిళా రిజర్వేషన్లు.. డీలిమిటేషన్ బిల్లు ఆమోదం కోసం కేంద్రంలోని ముఖ్య నేతలు కీలక మంత్రాంగం కొనసాగిస్తున్నారు. మరోసారి బిల్లు ప్రవేశ పెట్టటం ఆమోదం కోసం కసరత్తు జరుగుతోంది. ఇందుకు ముహూర్తం దాదాపు ఖరారైంది.కేంద్రం మరోసారి నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్), మహిళా రిజర్వేషన్ల అంశం పైన కీలక మంత్రాంగం సాగిస్తోంది. ఇటీవల ముగిసిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను ప్రభుత్వం ఇంకా అధికారికంగా ముగించకపోవడం (ప్రోరోగ్ చేయకపోవడం) వెనుక భారీ వ్యూహం కనిపిస్తోంది. డీలిమిటేషన్‌పై ప్రభుత్వానికి ఉన్న ప్రణాళిలను ప్రతిపక్షాలతో పంచుకోవాలని, మరో 25 ఏళ్లపాటు లోక్‌సభ సీట్లను పెంచవద్దని కోరుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే లేఖ రాశారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌కు 'సర్' నోటీసు..
# కారణమిదే..!



**హైదరాబాద్, ఆగస్టు 28:** తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 'సర్' (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) అధికారులు నోటీసులు ఇచ్చారు. సర్ ఫామ్‌లో మంత్రి తండ్రి పేరు తప్పుగా పడడంతో బీఎల్వో ఆయనకు నోటీసులు పంపారు. ఓటరు జాబితాలో తండ్రి పేరు సవరణకు తగిన పత్రాలను సమర్పించాలని బీఎల్వో కోరారు.ప్రపంచ పటాలు పరిశీలించండి

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు శుక్రవారం 'సర్' అధికారులు నోటీసులు ఇచ్చారు. ఓటరు జాబితాలో మంత్రి తండ్రి పేరు తప్పుగా పడినందున సవరణకు అవసరమైన పత్రాలు సమర్పించాలని బీఎల్‌వో ఆ నోటీసుల్లో తెలిపారు అనంతరం.. మంత్రి తన తండ్రి పేరు సవరణకు అవసరమైన పత్రాలను అందజేశారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే అయిన పొన్నం ప్రభాకర్ తండ్రి పేరు పొన్నంద సత్తయ్య గౌడ్. ఆయనను పొన్నం సత్తయ్య అని కూడా పిలిచేవారు.

# హైదరాబాద్‌లో దొరికిన నకిలీ వైద్యులు

**హైదరాబాద్ :** వైద్య చికిత్స పేరుతో ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే నకిలీ వైద్యుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ ప్రజలను హెచ్చరించారు. వైద్యం కోసం ఆసుపత్రులకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆసుపత్రి లేదా క్లినిక్‌కు వెళ్లినప్పుడు రిసెప్షన్ వద్ద జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ జారీ చేసిన అధికారిక రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ప్రదర్శించారో లేదో తనిఖీ చేయాలని ఆయన పేర్కొన్నారు. వైద్యుల పేర్లు వారి విద్యార్హతలు, తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ కేటాయించిన రిజిస్ట్రేషన్ నంబర్ తప్పనిసరిగా బోర్డుపై లేదా కనిపించేలా ప్రదర్శించాలని ఆయన నొక్కి చెప్పారు.ఒకవేళ వైద్యుని అర్హతల పట్ల ఏవైనా సందేహాలు ఉంటే, వెంటనే వెబ్‌సైట్‌ను సందర్శించి, అందులోని సెర్చ్ టూల్‌లో వైద్యుని పేరు లేదా రిజిస్ట్రేషన్ నంబర్‌ను నమోదు చేసి వివరాలను సరిచూసుకోవాలని ఆయన సూచించారు. ఒకవేళ వెబ్‌సైట్‌లో వివరాలు కనిపించకపోతే ఆ వ్యక్తిని నకిలీ వైద్యునిగా గుర్తించాలని ఆయన తెలిపారు. ప్రజారోగ్యాన్ని కాపాడటంలో హైదరాబాద్ పోలీసుల నిబద్ధత ను పునరుద్ఘాటిస్తూ, " కార్యక్రమం ద్వారా కల్తీ ఆహారంపై ఇప్పటికే



కఠిన చర్యలు తీసుకుం టున్నామని ఆయన గుర్తుచేశారు. నకిలీ వైద్యుల పై నిఘా పెంచామని, ఇటీవల అటువంటి 12 మందిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు.ఎక్కడైనా నకిలీ వైద్యులు ఉన్నట్లు సమాచారం తెలిస్తే, దయచేసి 112 నంబర్‌కు లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని సీపీ సజ్జనార్ తెలిపారు. అమాయకుల ప్రాణాలను కాపాడటంలో సహకరించాలని పేర్కొన్నారు. నకిలీ వైద్యులపై పోలీసుల నిఘా కొనసాగు తూనే ఉంటుందని చెప్పారు.దొరికిన నకిలీ వైద్యులు : హైదరాబాద్?లో కొందరు క్లినిక్ నిర్వాహకులు వైద్యులుగా మొదలై, 'నకిలీ వైద్యులు'గా మారిపోయారు. ఈ నకిలీ వైద్యుల కార్యకలాపాలపై పక్కా సమాచారం అందడంతో హైదరాబాద్ నగర పోలీస్ టాస్క్ ఫోర్స్ రంగంలోకి దిగింది. వారు జూబ్లీ హిల్స్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో ఒకేసారి ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ ప్రత్యేక ఆపరేషన్ లో పోలీసులు 11 మంది నకిలీ వైద్యులను, ఒక మెడికల్ షాపు యజమానిని అరెస్టు చేశారు. మధురానగర్, జూబ్లీ హిల్స్, హిమాయ త్‌నగర్, బోరబండ, రామ్‌గోపాల్‌పే ట్, డోమల్ గూడ, చిల్కలగూడ, ఓయూ క్యాంపస్ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 11 కేసులు నమోదు చేయడంతో, ఈ మోసగాళ్లు నడుపుతున్న దందా బట్టబయలైంది.నకిలీ వైద్యులతో గాలిలో కలుస్తున్న ప్రాణాలు : నకిలీ వైద్యుల వల్ల ప్రజల జేబులు ఖాళీ అవుతున్నాయి. అంతేకాదు ప్రాణాలు గాలిలో కూడా కలిసి పోతున్నాయి.

## ఏపీలో ఫెయిలైన విధానం తెలంగాణలో ఎందుకు..
# రేవంత్ సర్కార్‌పై హరీష్ రావు ఫైర్

**హైదరాబాద్, ఆగస్టు 28:** పాలిటెక్నిక్ కాలేజీలను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడంపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. జీవో 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ, ఢిల్లీలో ఇలాంటి విధానాలు విఫలం కావడంతో వెనక్కి తీసుకున్నారని గుర్తు చేసిన హరీష్ రావు.. అక్కడ ఫెయిలైన విధానాన్ని తెలంగాణలో ఎందుకు అమలు చేస్తున్నారని నిల దీశారు. వరంగల్‌లో పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళనకు మద్దతు తెలిపేందుకు వెళ్లిన ఆయనను పోలీసులు అరెస్ట్ చేశారు.ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల విలీనం అంశం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. స్కిల్ యూనివర్సిటీలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను విలీనం చేయడాన్ని వ్యతిరే కిస్తూ విద్యార్థులు చేపట్టిన ఆందోళనకు బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంటనే జీవో 97ను



రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వరంగల్‌లో ఆందోళన చేస్తున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులను పరామర్శించేందుకు వెళ్లిన హరీశ్‌రావును పోలీసులు అరెస్టు చేసి సుబేదారి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఆ తర్వాత మీడియాతో మాట్లాడిన హరీష్ రావు.. తమ భవిష్యత్తును కాపాడాలని విద్యా ర్థులు శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే వారి గొంతు ఎం దుకు నొక్కుతున్నారని ప్రశ్నించారు. విద్యార్థులు ఏమైనా టెర్ర రిస్టులా అని రేవంత్ రెడ్డి ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలిటెక్నిక్ కాలేజీలను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడం వల్ల భవిష్యత్తులో ప్రైవేటీకరణకు అవకాశం ఏర్పడి.. ఫీజులు భారీగా పెరిగే ప్రమాదం ఉందని హరీశ్‌రావు ఆరోపి ంచారు. ప్రస్తుతం పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు తక్కువ ఫీజులతో పాలిటెక్నిక్ చదువుకుంటున్నారని చెప్పారు. ఫీజులు పెరిగితే ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని పేర్కొన్నారు.ఇలాంటి సినిమాలు పిల్లలు చూస్తే ఏమైనా ఉందా? 'టాక్సిక్' సినిమాపై అన్నామలై తీవ్ర విమ ర్శలు.. యష్ కౌంటర్‌మైనింగ్ ఏడీ ఆస్తులు రూ.100 కోట్లు.. డ్రైవర్ చేత లంచాలు, కుమార్తె అకౌంట్‌కు డబ్బులు ట్రాన్స్‌ఫర్ సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన మంత్రి కొండా సురేఖ.. పరకాల వివాదం తర్వాత ఆసక్తికర పరిణామంఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్, ఢిల్లీ పరిస్థితుల గురించి హ రీశ్‌రావు ప్రస్తావించారు. అక్కడ ఇలాంటి గుర్తు చేశారు.

## కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై
# బీఆర్ఎస్ 'పోరుబాట'



**హైదరాబాద్, ఆగస్టు 28:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై పోరు బాటకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు నిచ్చా రు. ఈరోజు(శుక్రవారం) పార్టీ శ్రేణులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహి ంచిన మాజీ మంత్రి.. నేతలకు దిశానిర్దేశం చేశారు. సెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు కాంగ్రెస్ మోసాలు చేసిందంటూ బీఆర్ఎస్ పోరుబాటకు సిద్ధమై ంది. వారం రోజుల పాటు వినూత్న నిరసన కార్యక్రమాలను చేపట్టాలని, 420 హామీల అమలు వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు. వెయ్యి రోజులైనా నెరవేరని హామీలపై ప్రజలను చైతన్యవంతం చేయాలని, కాంగ్రెస్ హామీల వైఫల్యం, అవినీతిపై పోరాడాలని టెలికాన్ఫరెన్స్‌లో నేతలకు కేటీఆర్ నిర్దేశం చేశారు. సెప్టెంబర్1న తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జ్‌షీట్‌తో బీఆర్ఎస్ ప్రజల్లోకి వెళ్లనుంది.

# " లక్షల మందికి నష్టం చేస్తారా ?"
## ఉపఎన్నికలపై మద్రాస్ హైకోర్టుకు విజయ్ ప్రశ్న..!



తమిళనాడులో గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత వివిధ కారణాలతో ఖాళీ అయిన ఐదు శాసన సభ స్థానాల్లో ఉప ఎన్నికల నిర్వహణ వ్యవ హారం మద్రాస్ హైకోర్టులో మరోసారి ప్రస్తావ-నకు వచ్చింది. ఈ ఐదు స్థానాల్లో ఎన్నికలు నిర్వహించాల్సిందేనని విజయ్ సర్కార్ పట్టుబడుతుంటే.. హైకోర్టు, ఈసీ మాత్రం ఆసక్తిచూపడం లేదు. ఈ నేపథ్యంలో మద్రాస్ హైకోర్టులో దాఖలైన పిటిషన్ పై విచారణ సందర్భంగా ఇవాళ ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి.

రాష్ట్రంలో విజయ్ రాజీనామాతో ఖాళీ అయిన తిరుచ్చి ఈస్ట్ స్థానంతో పాటు పెరుందురై, అంబసముద్రం, విరాలిమలై, కరూర్ సీట్లలో జూలై 10న ఉప ఎన్నికల నిర్వహణకు ఈసీ సిద్ధం కాగా.. వీటిలో దాఖలైన ఎన్నికల పిటిషన్లు పెండింగ్ లో ఉన్నాయనే కారణంతో.. మద్రాస్ హైకోర్టు వాటికి జూలై 31 వరకూ బ్రేక్ వేసింది. ఈ మధ్యంతర ఉత్తర్వును తదనంతరం సెప్టెంబర్ 8 వరకు పొడిగించారు. ఈలోగా సదరు నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల పిటిషన్లపై కోర్టు తుది నిర్ణయం వెలువడే వరకు అక్కడ ఉప ఎన్నికలు నిర్వహించే ఉద్దేశం లేదని ఎన్నికల సంఘం హైకోర్టుకు తెలిపింది. తాజాగా ఈ కేసులో ప్రతివాదిగా ఉన్న సీఎం విజయ్ .. కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేశారు.

# కాలుష్యంపై పవన్ కళ్యాణ్‌కు ఫిర్యాదు చేసిన గ్రామస్థులు..
## డిప్యూటీ సీఎం ఆదేశాలతో రంగంలోకి అధికారులు

**అనకాపల్లి జిల్లా:** కృష్ణంపాలెం గ్రామస్థుల ఫిర్యాదుపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్ సంస్థ కారణంగా కాలుష్యం ఎదురవుతోందని గ్రామస్థులు సోషల్ మీడియా ద్వారా పవన్ దృష్టికి తీసుకెళ్లారు. వీటిపై స్పందించిన డిప్యూటీ సీఎం.. అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో రంగంలోకి దిగిన కాలుష్య నియంత్రణ మండలి అధికారులు.. ఆ పరిశ్రమలో తనిఖీలు నిర్వహించారు. కాలుష్య నియంత్రణ పరికరాలు, చిమ్నీ ఏర్పాటు చేసిన తర్వాతే కమిషనింగ్ ప్రారంభించాలని అధికారులు.. పరిశ్రమ వర్గాలకు తేల్చి చెప్పారు.అనకాపల్లి జిల్లాలోని రాంబిల్లి మండలం కృష్ణంపాలెం గ్రామస్థుల ఫిర్యాదుపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రియాక్ట్ అయ్యారు. బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్ సంస్థ కార్యకలాపాల కారణంగా తమ గ్రామంలో తీవ్రమైన కాలుష్య సమస్యలు ఎదుర్కొంటున్నామని వారు సోషల్ మీడియా వేదికగా తమ మొరపెట్టుకున్నారు. ఇది కాస్తా పవన్ కళ్యాణ్ దృష్టికి వెళ్లడంతో ఆయన స్పందించారు.



బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్ పరిశ్రమలో తనిఖీలు నిర్వహించాలని కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కాలుష్య నియంత్రణ మండలి అధికారులు బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్ సంస్థలో తనిఖీలు చేపట్టారు. పరిశ్రమలో యంత్ర పరికరాల ట్రయల్ రన్ సందర్భంగా కలప వ్యర్థాలను ఇంధనంగా వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ప్రక్రియలో బాయిలర్ నుంచి వెలువడుతున్న కాలుష్య వాయువులు అత్యవసర ద్వారం ద్వారా సమీపంలోని గ్రామాల వైపు వ్యాపిస్తున్నట్లు పీసీబీ అధికారుల పరిశీలనలో తేలింది.

ఇలాంటి సినిమాలు పిల్లలు చూస్తే ఏమైనా ఉందా? 'టాక్సిక్' సినిమాపై అన్నామలై తీవ్ర విమర్శలు.. యష్ కౌంటర్

బాయిలర్ నుంచి వెలువడే ఉద్గారాలను నియంత్రించేందుకు నిబంధనల ప్రకారం మల్టీసైక్లోన్ డస్ట్ కలెక్టర్ అనే వాయు కాలుష్య నియంత్రణ పరికరాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. దీన్ని బాయిలర్ పొగ గొట్టానికి అనుసంధానం చేసి.. శుద్ధి చేసిన ఉద్గారాలను తగిన ఎత్తు కలిగిన చిమ్నీ ద్వారా బయటకు పంపాల్సి ఉంటుంది. అయితే యంత్రాల ప్రీ కమిషనింగ్ ప్రక్రియలో బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్ సంస్థ ఈ నిబంధనలను పూర్తిస్థాయిలో పాటించడం లేదని కాలుష్య నియంత్రణ మండలి అధికారులు గుర్తించారు.దీంతో కాలుష్య నియంత్రణ పరికరాలను ఏర్పాటు చేసిన తర్వాతే పరిశ్రమ కార్యకలాపాలను కొనసాగించాలని సంస్థ సూచించారు.

# వ్యాపార ఆవిష్కరణ, సుస్థిర సమాజంపై గీతంలో అంతర్జాతీయ సదస్సు

**పటాన్ చెరు, ఆగస్టు 28:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ బిజినెస్ కు చెందిన సెంటర్ ఫర్ బిజినెస్ గ్రోత్ (సీబీజీ), రెండవ అంతర్జాతీయ వ్యాపార ఆవిష్కరణ, సుస్థిర సమాజం సదస్సు (బీఐఎస్ఎస్-2026)ను డిసెంబర్ 10-11, 2026 తేదీలలో నిర్వహించనుంది. 'మానవ-యంత్ర అనుసంధానం ద్వారా వ్యాపార శ్రేష్ఠత: మానవ అంతర్దృష్టి, యంత్ర మేధస్సు' అనే ఇతివృత్తంతో జరగనున్న ఈ సదస్సు, వ్యాపారంలో మానవ మేధస్సు, కృత్రిమ మేధస్సు మధ్య అభివృద్ధి చెందుతున్న సంబంధాన్ని అన్వేషించడానికి ప్రముఖ విద్యావేత్తలు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు, వర్ధమాన పండితులను ఒకచోట చేర్చనుంది.అమెరికాలోని నార్త్ కరోలినాలో ఉన్న ఎలోన్ విశ్వవిద్యాలయంలోని మార్తా అండ్ స్పెన్సర్ లవ్ స్కూల్ ఆఫ్ బిజినెన్ డీన్, మేనేజ్ మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ప్రొఫెసర్ హయా అజ్జన్ కీలకోపన్యాసం చేయనున్నారు. బీఐఎస్ఎస్-2026. అత్యాధునిక పరిశోధనలను ప్రదర్శించడానికి, ఆలోచనలను పంచుకోవడానికి, వివిధ రంగాల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి, బాధ్యతాయుతమైన కృత్రిమ మేధస్సు స్వీకరణకు సంబంధించిన పరివర్తనాత్మక విధానాలను పరిశీలించడానికి ఒక ప్రపంచ వేదికను అందిస్తుంది. సంస్థలు బలమైన మానవ-కేంద్రీకృత దృక్పథాన్ని కొనసాగిస్తూనే, ఆవిష్కరణ, ఉత్పాదకత, సుస్థిరత, సమ్మిళితత్వం, దీర్ఘకాలిక వ్యాపార వృద్ధిని సాధించడానికి కృత్రిమ మేధస్సును ఎలా ఉపయోగించుకోవచ్చు అనే అంశంపై చర్చలు కేంద్రీకృతమవుతాయి.ఈ సదస్సులో కీలకోపన్యాసాలు, పరిశోధనా పత్రాల సమర్పణలు, పోస్టర్ ప్రదర్శనలు, ప్యానెల్ చర్చలు, అండర్ గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం ఒక ప్రత్యేక వర్ధమాన పండితుల వేదిక ఉంటాయి.ఏఐ వ్యాపార పరివర్తన, సుస్థిరత, సమ్మిళిత అభివృద్ధికి సంబంధించిన భావనాత్మక పత్రాలు, అనుభావిక అధ్యయనాలు, కేస్ విశ్లేషణలు, అంతర్-విషయ పరిశోధనలను సమర్పించడానికి ఒక ప్రత్యేక వేదిక యూజీ, పీజీ విద్యార్థులకు అవకాశాన్ని అందిస్తుంది.ఎంపిక చేసిన అధిక-నాణ్యత పత్రాలు, సంబంధిత జర్నల్స్ పీర్-రివ్యూ, సంపాదకీయ నిర్ణయాలకు లోబడి ఐజేపీఎం, ఐజేపీఎంబీ వంటి అనుబంధ స్కోపస్-ఇండెక్స్డ్ జర్నల్స్ కు ప్రచురణకోసం పంపడానికి పరిగణనలోకి తీసుకోవచ్చు. ఈ సదస్సులో సమర్పించిన అత్యుత్తమ పత్రాలు ఉత్తమ పత్ర పురస్కారాల కోసం కూడా పరిగణించబడతాయి.అమూర్త పత్రాలను సెప్టెంబర్ 15 లోగా, పూర్తి పత్ర సమర్పణ అక్టోబర్ 10వ తేదీ లోగా చేయాలని, సదస్సులో పాల్గొనాలనుకునే వారు తమ పేర్లను సెప్టెంబరు 30లోగా నమోదు చేసుకోవాలన్నారు.ఈ సదస్సును డాక్టర్ అజయ్ కుమార్, డాక్టర్ ఆర్. వీరబాబు నిర్వహిస్తున్నారు. ఇతర సమాచారం కోసం డాక్టర్ అజయ్ కుమార్ 88266 99667 లేదా డాక్టర్ ఆర్. వీరబాబు 99665 78892లను సంప్రదించాలని, లేదా బిస్2026ఏగీతం. ఇన్కు ఈమెయిల్ చేయాలని సూచించారు.

# మతసామరస్యానికి ప్రతీకగా చేగుంటలో రాఖీ వేడుక

**చేగుంట, ఆగస్టు 28 మెదక్ టుడే న్యూస్**

రాఖీ పండుగ సోదరభావానికి, మత సామరస్యానికి ప్రతీక అని చేగుంట పట్టణంలో జరిగిన ఓ వేడుక మరోసారి నిరూపించింది.చేగుంట ఉప సర్పంచ్ ప్రముఖ సామాజిక సేవకుడు, పేదల ఆప్తుడిగా పేరుగాంచిన మహమ్మద్ రఫీకి, అదే పట్టణానికి చెందిన పొట్టి శ్రీలత, లక్ష్మి, అనే మహిళలు గురువారం రాఖీ కట్టి తమ సోదరభావాన్ని చాటుకున్నారు.ముస్లిం సోదరుడికి హిందూ సోదరీమణులు రాఖీ కట్టడం అక్కడున్న వారందరినీ ఆకట్టుకుంది. రాఖీ పండుగను కుల, మతాలకు అతీతంగా జరుపుకోవాలని, మానవత్వమే మన మతమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# రక్షా బంధన్ సందడితో కిటకిటలాడుతున్న చేగుంట షాపులు

**చేగుంట, ఆగస్టు 28 మెదక్ టుడే న్యూస్**


అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన రక్షా బంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని చేగుంట మండల కేంద్రంలోని దుకాణాలు కిటకిటలాడుతున్నా యి.రాఖీల కొనుగోలు కోసం మహిళలు, యువతులు పెద్ద ఎత్తున దుకాణాలకు తరలివస్తున్నారు. రంగురంగుల రాఖీలు, గిఫ్ట్ ఆర్టికల్స్‌తో షాపులు సందడిగా మారాయి.మానవ సంబంధాల్లోని పవిత్రమైన సహోదర భావాన్ని బలోపేతం చేసే పండుగ రాఖీ పండుగ అని, ప్రతి సంవత్సరం శ్రావణ మాస పౌర్ణమి నాడు జరుపుకునే ఈ పండుగ భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల్లో అనాదిగా కొనసాగుతున్న గొప్ప ఆచారమని ప్రముఖులుపేర్కొన్నారు.అన్నాతమ్ముళ్లు తమ అక్కాచెల్లెళ్లకు ఎల్లవేళలా అండగా నిలబడతారనే భరోసాను ఇచ్చే పండుగ ఇదని, రక్షా బంధన్ ప్రతి కుటుంబంలో సంతోషం, శాంతి, ఐశ్వర్యం నింపాలని, అన్నాచెల్లెళ్ల అనుబంధం చిరస్థాయిగా కొనసాగాలని వారు ఆకాంక్షించారు.

# ఆత్మీయ బంధానికి ప్రతీక రక్షాబంధన్

**- మహిళల భద్రతే సమాజ ప్రగతికి పునాది: నీలం మధు ముదిరాజ్**





**పటాన్‌చెరు, ఆగస్టు 28:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
అన్నాచెల్లెళ్ల అనురాగం, నమ్మకం, బాధ్యతలకు రక్షాబంధన్ పండుగ నిదర్శనమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. రాఖీ పండుగ సందర్భంగా శుక్రవారం ఆయన నివాసంలో పలువురు మహిళలు నీలం మధుకు రాఖీలు కట్టి ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మహిళలకు మిఠాయిలు తినిపించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. రక్షాబంధన్ కేవలం దారం కట్టే సంప్రదాయం కాదని, స్త్రీలకు ఇచ్చే రక్షణ భరోసా అని పేర్కొన్నారు. సమాజంలో మహిళలు గౌరవంగా, భద్రంగా జీవించే వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మహిళా సాధికారతకు, వారి సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఇలాంటి పండుగలు సమాజంలో సోదరభావం, ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అధ్వానంగా చేగుంట ఆర్ఓబీ ప్రత్యామ్నాయ రహదారి - ఇబ్బందులు పడుతున్న ప్రజలు




**చేగుంట ఆగస్టు 28 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండల కేంద్రంలోని మెదక్ రోడ్డులో నిర్మిస్తున్న ఆర్ఓబీ (రైల్వే ఓవర్ బ్రిడ్జి) పనుల నేపథ్యంలో బైపాస్ మక్కా రాజుపేట రోడ్ నుండి చేగుంట గ్రామంలోకి రావడానికి ఏర్పాటు చేసిన ప్రత్యామ్నాయ రహదారి అధ్వానంగా మారింది.రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి, బురదమయంగా తయారై వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలకు రోడ్డు పూర్తిగా దెబ్బతిని ప్రయాణానికి అనువుగా లేకుండా పోయింది.అధికారులు వెంటనే స్పందించి గుంతలను పూడ్చి, రహదారిని మరమ్మతు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# గూడెం వారింట ఘనంగా రక్షాబంధన్ వేడుకలు


**ఎమ్మెల్యే జీఎంఆర్‌కు రాఖీలు కట్టిన సోదరీమణులు**



**పటాన్‌చెరు, ఆగస్టు 28:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల అనురాగానికి, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నివాసంలో అత్యంత వేడుకగా జరిగాయి. రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ నివాసంలో పండుగ సంబరాలు మిన్నంటాయి.శనివారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నివాసానికి చేరుకున్న ఆయన సోదరీమణులు నర్సమ్మ, సువర్ణలు.. ఎమ్మెల్యే జీఎంఆర్‌తో పాటు మరో సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డిలకు రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించి ఆశీస్సులు అందజేశారు. అనంతరం గూడెం మహిపాల్ రెడ్డి కుమార్తె కొలన్ రాజేశ్వరి రెడ్డి తన సోదరుడు గూడెం విక్రమ్ రెడ్డికి రాఖీ కట్టారు. అలాగే కీర్తిశేషులు గూడెం విష్ణువర్ధన్ రెడ్డి కుమార్తె రుధిర, గూడెం విక్రమ్ రెడ్డి కుమార్తె మహిరలు తమ సోదరులు అక్షయ్ రెడ్డి, నిహాన్ రెడ్డిలకు రాఖీలు కట్టి తమ అనుబంధాన్ని చాటుకున్నారు. కుటుంబ సభ్యులందరి సమక్షంలో జరిగిన ఈ వేడుకలతో గూడెం వారింట పండుగ శోభ వెల్లివిరిసింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలను మరింత బలోపేతం చేసే గొప్ప పండుగ రాఖీ అని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ ఆయన హృదయపూర్వక రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# భారతి నగర్‌లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**- బీఆర్ఎస్ నాయకులకు రాఖీ కట్టిన మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి**



**రామచంద్రపురం, ఆగస్టు 28:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని రామచంద్రపురం పరిధిలోని భారతి నగర్ డివిజన్‌లో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలను అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, పరమేష్ యాదవ్, బూన్, నర్సింహ, జైపాల్, నరేష్, సుధాకర్ తదితరులకు శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అన్నదమ్ముల అనుబంధానికి, ఆప్యాయతకు ప్రతీకగా నిలిచే ఈ వేడుకలో నాయకులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.
ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి ప్రత్యేక అతిథిగా పాల్గొని, నాయకులందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు గోక శశికళ యాదవ రెడ్డి





**పటాన్‌చెరు, ఆగస్టు 28:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
?రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నివాసంలో రాఖీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు మహిళలతో కలిసి తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు శ్రీమతి శశికళ యాదవ రెడ్డి ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టారు. అనంతరం ఆయనకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.?ఈ సందర్భంగా గోక శశికళ యాదవ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలోని మహిళలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఒక అన్నలా అండగా నిలుస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి, వారి సాధికారతకు అత్యంత ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు.?అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మాట్లాడుతూ... తెలంగాణ ఆడపడుచులందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో మహిళల భద్రత, ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ప్రతి మహిళ గౌరవంగా, సురక్షితంగా జీవించేలా సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పుష్ప నాగేష్, మాజీ కౌన్సిలర్ గోక అనిరుద్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన మహిళా నేతలు, అధికారులు పాల్గొన్నారు.

# ఈ చిన్నారిది లక్కీ హ్యాండ్ – డ్రా తీస్తే తమ కుటుంబానికే వచ్చిన ఇందిరమ్మ ఇంటి టోకెన్

హైదరాబాద్ :హైదరాబాద్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం నిర్మించనున్న ఇందిరమ్మ టవర్స్‌లో ఫ్లాట్ల కేటాయింపునకు నేడు లక్కీడ్రా ప్రక్రియ ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్‌దేవుపల్లి లక్ష్మీగూడలో ఆసక్తికరమైన సన్నివేశం ఎదురైంది. లక్కీ డ్రా టోకెన్‌ను ఓ బాలుడితో తీయించగా ఆ చిన్నోడి కుటుంబాన్నే ఇల్లు వరించడం అందరినీ ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురిచేసింది. దానికి సంబంధించిన వీడియోను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.చాలా అరుదు ఇలాంటి సన్నివేశాలు : పేదల సొంతింటి కల తీర్చాలనే ఈ ప్రభుత్వ సంకల్పానికి, దేవుడి ఆశీస్సులు తోడైనట్టు చిన్నోడు తీసిన లక్కీ డ్రాలో వారి కుటుంబానికే (జరపుల లక్ష్మీ) టోకెన్ రావడం తమ అందరినీ ఆనందానికి, ఆశ్చర్యానికి గురిచేసిందని మంత్రి చేసిన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇలాంటి సందర్భాలు చాలా అరుదు, చిన్న పిల్లలు దేవుళ్లతో సమానమని ఆయన గుర్తుచేశారు. చిన్నారులు స్వచ్ఛమైన మనసు కలిగినవారని ఆ దేవుడి



ఆశీర్వాదం, ప్రభుత్వ సహకారంతో వారి కల నేరవేరుతున్నందున ఆ కుటుంబం సొంతింటిలో జీవితాంతం చల్లగా బతకాలని, ఆ ఆడబిడ్డను ఆశీర్వదించాలని మంత్రి వీడియోను షేర్ చేశారు.నాలుగు రోజుల పాటు లక్కీ డ్రా : మరోవైపు, నేటి నుంచి ఈ నెల 31వ తేదీ వరకు హైదరాబాద్ లోని 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సుమారు సుమారు 8 వేల ఫ్లాట్లకు లక్కీడ్రా నిర్వహిస్తున్న ట్లు మంత్రి తెలిపారు. రోజుకు నాలుగు నియోజకవర్గాల చొప్పున ఈ లక్కీ డ్రా ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో 480 ఫ్లాట్లకు 600 మంది లబ్ధిదారులను లక్కీడ్రా ద్వారా ఎంపిక చేస్తామని, అనంతరం అధికారులు క్షేత్రస్థాయిలో తుది పరిశీలన చేసి వీరిలో ఎవరైనా అనర్హులుగా తేలితే మిగిలిన 120 మందిలోని అర్హులకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. క్యూర్ పరిధిలో తొలి విడతలో భాగంగా లక్ష ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకు సాగుతోందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. మరో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్థలాల గుర్తింపు ప్రక్రియ పూర్తయిందని, ఆయా నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం సెప్టెంబర్ 3వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని వెల్లడించారు.

## హైదరాబాద్ వాసులకు అలర్ట్: ఆ ప్రాంతాల్లో 24 గంటల పాటు నీటి సరఫరా బంద్




**హైదరాబాద్** మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ (ఎవీఎబ్బీదీ) నగరవాసులకు కీలక ప్రకటన విడుదల చేసింది. పైప్‌లైన్ జంక్షన్ పనుల కారణంగా నగరంలోని పలు ప్రాంతాల్లో 24 గంటల పాటు మంచినీటి సరఫరా నిలిచిపోనున్నట్లు వెల్లడించింది.జలమండలి వెల్లడించిన వివరాల ప్రకారం, బండ్లగూడ క్రాస్ రోడ్ వద్ద చేపడుతున్న పైప్‌లైన్ పనుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. శనివారం (ఆగస్టు 29) ఉదయం 10 గంటల నుంచి ఆదివారం (ఆగస్టు 30) ఉదయం 10 గంటల వరకు నీటి సరఫరాను నిలిపివేయనున్నారు. ఆదివారం ఉదయం 10 గంటల తర్వాత సరఫరా పునరుద్ధరిస్తామని అధికారులు స్పష్టం చేశారు.నీటి సరఫరా నిలిచిపోయే ప్రాంతాలలో శాస్త్రిపురం, బండ్లగూడ, శంషాబాద్, మధుబన్, దుర్గా నగర్, సులేమాన్ నగర్, పీడీపీ, గోల్డెన్ హైట్స్, అత్తాపూర్, కిస్మత్‌పూర్, 9 నంబర్, అల్లాబండ, భోజగుట్ట, గంధంగూడ, ప్రసన్న నగర్, జూబ్లీహిల్స్, తట్టిఖానా, గచ్చిబౌలి, మాదాపూర్ ఉన్నాయి.ఈ నేపథ్యంలో, ప్రభావిత ప్రాంతాల ప్రజలు నీటిని ముందుగానే తగినంత నిల్వ చేసుకోవాలని, అంతరాయం సమయంలో పొదుపుగా వాడుకోవాలని జలమండలి అధికారులు విజ్ఞప్తి చేశారు.

## ప్రజల నుంచి వాట్సాప్ ద్వారా దరఖాస్తులు వచ్చినా పరిష్కరించాలి: అధికారులకు మంత్రి జూపల్లి ఆదేశం

హైదరాబాద్ :ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ నెలల తరబడి తిరిగే పరిస్థితి ఉండకూడదని.. వాట్సాప్ లేదా ఈమెయిల్ ద్వారా దరఖాస్తు పంపినా అధికారులు తక్షణమే స్పందించాలని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. పానగల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ప్రజా సమస్యల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండున్నర ఏళ్లుగా ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులు, వాటి పరిష్కారంపై అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజలు తమ రోజువారీ పనుల్లో బిజీగా ఉంటారని, అందుకే పేరు, చిరునామా, ఫోన్ నంబర్‌తో కూడిన రాతపూర్వక ఫిర్యాదును వాట్సాప్ లేదా ఈమె యిల్ ద్వారా సంబంధిత అధికారులకు పంపవ చ్చని వెల్లడించారు. అధికారులు ఆ దరఖా స్తులను ప్రింట్ తీసుకుని వెంటనే పరిశీలి ంచాలని ఆదేశించారు. ప్రజలు



ఇచ్చే దరఖాస్తులకు గరిష్ఠంగా వారం రోజుల్లో పరిష్కారం చూపాలని, ముఖ్యంగా విద్యార్థులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను రెండు మూడ్రోజుల్లోనే జారీ చేయాలని స్పష్టమైన గడువు విధించారు.అధికారులు తమ పాత పనితీరును మార్చుకోవాలని, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని జూపల్లి సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

# హైదరాబాద్‌లో దొరికిన నకిలీ వైద్యులు

హైదరాబాద్ : వైద్య చికిత్స పేరుతో ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే నకిలీ వైద్యుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ ప్రజలను హెచ్చరించారు. వైద్యం కోసం ఆసుపత్రులకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆసుపత్రి లేదా క్లినిక్‌కు వెళ్లినప్పుడు రిసెప్షన్ వద్ద జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ జారీ చేసిన అధికారిక రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ప్రదర్శించారో లేదో తనిఖీ చేయాలని ఆయన పేర్కొన్నారు. వైద్యుల పేర్లు వారి విద్యార్హతలు, తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ కేటాయించిన రిజిస్ట్రేషన్ నంబర్ తప్పనిసరిగా బోర్డుపై లేదా కనిపించేలా ప్రదర్శించాలని ఆయన నొక్కి చెప్పారు.ఒకవేళ వైద్యుని అర్హతల పట్ల ఏవైనా సందేహాలు ఉంటే, వెంటనే వెబ్‌సైట్‌ను సందర్శించి, అందులోని సెర్చ్ టూల్‌లో వైద్యుని పేరు లేదా రిజిస్ట్రేషన్ నంబర్‌ను నమోదు చేసి వివరాలను సరిచూసుకోవాలని ఆయన సూచించారు. ఒకవేళ వెబ్‌సైట్‌లో వివరాలు కనిపించకపోతే ఆ వ్యక్తిని నకిలీ వైద్యునిగా గుర్తించాలని ఆయన తెలిపారు. ప్రజారోగ్యాన్ని కాపాడటంలో హైదరాబాద్ పోలీసుల నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, " కార్యక్రమం ద్వారా కల్తీ ఆహారంపై ఇప్పటికే కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన గుర్తుచేశారు. నకిలీ వైద్యులపై నిఘా పెంచామని, ఇటీవల అటువంటి 12 మందిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు.ఎక్కడైనా నకిలీ వైద్యులు ఉన్నట్లు సమాచారం తెలిస్తే, దయచేసి 112 నంబర్‌కు లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని సీపీ సజ్జనార్ తెలిపారు. అమాయకుల ప్రాణాలను కాపాడటంలో సహకరించాలని పేర్కొన్నారు. నకిలీ వైద్యులపై పోలీసుల నిఘా కొనసాగుతూనే ఉంటుందని చెప్పారు.దొరికిన నకిలీ వైద్యులు : హైదరాబాద్?లో కొందరు క్లినిక్ నిర్వాహకులు వైద్యులుగా మొదలై, 'నకిలీ వైద్యులు'గా మారిపోయారు. ఈ నకిలీ వైద్యుల కార్యకలాపాలపై పక్కా సమాచారం అందడంతో హైదరాబాద్ నగర పోలీస్ టాస్క్ ఫోర్స్ రంగంలోకి దిగింది. వారు జూబ్లీ హిల్స్,



సికింద్రాబాద్ ప్రాంతాల్లో ఒకేసారి ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ ప్రత్యేక ఆపరేషన్‌లో పోలీసులు 11 మంది నకిలీ వైద్యులను, ఒక మెడికల్ షాపు యజమానిని అరెస్టు చేశారు. మధురానగర్, జూబ్లీ హిల్స్, హిమాయత్‌నగర్, బోరబండ, రామ్‌గోపాల్‌పే ట్, డోమల్ గూడ, చిల్కలగూడ, ఓయూ క్యాంపస్ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 11 కేసులు నమోదు చేయడంతో, ఈ మోసగాళ్లు నడుపుతున్న దందా బట్టబయలైంది.నకిలీ వైద్యులతో గాలిలో కలుస్తున్న ప్రాణాలు : నకిలీ వైద్యుల వల్ల ప్రజల జేబులు ఖాళీ అవుతున్నాయి. అంతేకాదు ప్రాణాలు గాలిలో కూడా కలిసి పోతున్నాయి. సరైన రోగ నిర్ధరణ చేయకుండా ఇష్టానుసారంగా మందులు, ఇంజెక్షన్లు ఇస్తుండటంతో వందలాది మంది రోగులు తీవ్రమైన ఆరోగ్య సమస్యల బారిన పడి ఆసుపత్రుల పాలవుతు న్నారు. ఇటీవల కార్వాన్, ఖమ్మం, రాజేంద్రన గర్, ఆదిలాబాద్, నల్గొండ, జనగామ లాంటి ప్రాంతాల్లో ఇలాంటి ఫేక్ డాక్టర్ల తప్పుడు చికిత్సల వల్ల ఎంతో మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. తాజాగా క్లినిక్‌లలో పోలీసులు సోదాలు నిర్వహించారు. భారీ సంఖ్యలో నకిలీ సర్టిఫికెట్లు, ప్రిస్క్రిప్షన్ ప్యాడ్‌లు, స్టెతస్కోప్‌లు, బీపీ మీటర్లు, గ్లూకోజ్ బాటిళ్లు, ఇంజెక్షన్లు, ఇతర వైద్య పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.

# రాఖీ పండుగకు టీజీఎస్‌ఆర్టీసీ ఛార్జీల బాదుడు

హైదరాబాద్ :రాఖీ పండుగ సందర్భంగా టీజీఎస్‌ఆర్టీసీ ఛార్జీల పెంపు ప్రత్యేక బస్సుల్లో సాధారణ ఛార్జీపై 50 శాతం అదనం రాష్ట్రవ్యాప్తంగా 5,000 ప్రత్యేక బస్సు సర్వీసులు 1981 నాటి జీవో ప్రకారమే పెంపు అని అధికారుల వెల్లడి సాధారణ సర్వీసుల్లో ఛార్జీలు యథాతథం రాఖీ పౌర్ణమి వేళ ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినప్పటికీ, టికెట్ ధరలను భారీగా పెంచడంపై సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతునా ్నయి. పండుగ పూట తమ స్వగ్రామాలకు వెళ్లే సామాన్య ప్రయాణికులకు ఈ అదనపు ఛార్జీల బాదుడు భారంగా మారింది.రాఖీ పండుగను పురస్కరించుకుని ఆగస్టు 27 నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా




సుమారు 5,000 ప్రత్యేక బస్సులను నడపాలని టీజీఎస్‌ఆర్టీసీ నిర్ణయిం చింది. అయితే, ఈ బస్సుల్లో సాధారణ ఛార్జీల కంటే 50 శాతం అదనంగా వసూలు చేస్తున్నారు. ఉదాహరణకు, మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) నుంచి జడ్చర్లకు సాధారణ ఛార్జీ రూ. 150 ఉండగా, ప్రత్యేక బస్సుల్లో దానిని రూ. 190కి పెంచారు. అదేవి ధంగా, కరీంనగర్‌కు వెళ్లే సూపర్ డీలక్స్ బస్సు లో సాధారణ టికెట్ ధర రూ. 300 ఉండగా, ప్రస్తుతం రూ. 400 వసూలు చేస్తున్నారు. ఛార్జీల పెంపుపై ముందస్తు సమాచారం లేకపోవడంతో బస్సు ఎక్కిన తర్వాత తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ధరల పెంపుపై ముందే ప్రకటన విడుదల చేస్తే యపడుతున్నా రు. ఈ అంశంపై టీజీఎస్‌ఆర్టీసీ పీఆర్‌వో ప్రస న్న స్పందిస్తూ వివరణ ఇచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో 1981లో వెలువడిన ప్రభు త్వ ఉత్తర్వుల (జీవో) ప్రకారం, పండుగ సమ యాల్లో నడిపే ప్రత్యేక బస్సుల్లో సాధారణ ధర కంటే 1.5 రెట్లు అధికంగా వసూలు చేసే వెసు లుబాటు సంస్థకు ఉందని ఆమె స్పష్టం చేశారు.

## బీసీ, ఈబీసీ విద్యార్థులకు గుడ్‌న్యూస్.. విదేశీ చదువులకు తెలంగాణ సర్కార్ సాయం!

హైదరాబాద్ :విదేశాల్లో ఉన్నత విద్య చదవాలనుకునే బీసీ, ఈబీసీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 'మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి' పథకం కింద దరఖాస్తులు ఆహ్వానించింది. ఈ విడతలో 350 మంది విద్యార్థులను ఎంపిక చేయనుంది.ఎ ఒుత్తం 350 మందిలో 250 మంది బీసీ విద్యార్థులు ఉంటారు. మరో 100 మంది ఈబీసీ విద్యార్థులను ఎంపిక చేస్తారు. సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. అర్హులైన విద్యార్థులు నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.ఈ పథకానికి ఖాస్తు చేసుకునే విద్యార్థులు గ్రాడ్యుయేషన్‌లో కనీసం 60 శాతం మార్కులు సాధించి ఉండాలి. విదేశీ విశ్వవిద్యాలయాల్లో నాణ్యమైన ఉన్నత విద్య అభ్యసించాలనుకునే పేద,




మధ్యతరగతి బీసీ, ఈబీసీ విద్యార్థులకు ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఆర్థిక సాయం అందించనుంది.విదేశాల్లో చదువుకోవాలనే విద్యార్థుల కలలను సాకారం చేసేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. అర్హత ఉన్న విద్యార్థులు గడువు ముగిసేలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు

## అమెరికాలో తెలంగాణ యువతి హత్య: యూపీలో నిందితుడి అరెస్ట్

హైదరాబాద్ :అమెరికాలో హైదరాబాద్ యువతి నిఖిత గొడిశాల (27) హత్య కేసులో కీలక పురోగతి లభించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు అర్జున్ శర్మను తెలంగాణ పోలీసులు ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో అరెస్ట్ చేశారు. నిందితుడిని అమెరికాకు అప్పగించే ప్రక్రియను అధికారులు ఇప్పటికే ప్రారంభించారు.హైదరాబాద్‌లోని లాలాగూడ, విజయపురి కాలనీకి చెందిన నిఖిత, నాలుగేళ్ల క్రితం ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లారు. ఈ ఏడాది జనవరి 2న ఆమె మాజీ రూమ్‌మేట్, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అర్జున్ శర్మ, నిఖిత కనిపించడం లేదంటూ అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆ వెంటనే అతను భారత్‌కు తిరిగి వచ్చాడు.అర్జున్ ఫిర్యాదు చేసిన మరుసటి రోజే (జనవరి 3న) అతని అపార్ట్‌మెంట్‌లో నిఖిత మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఆమె శరీరంపై కత్తిపోట్లు ఉండటమే కాకుండా, మృతదేహం అప్పటికే కుళ్లిపోయిన స్థితిలో ఉంది. గతేడాది డిసెంబర్ 31వ తేదీనే ఆమె హత్యకు గురై ఉండవచ్చని దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు.నిఖిత తండ్రి ఆనంద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన హైదరాబాద్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



తన కుమార్తె వద్ద అర్జున్ అప్పు తీసుకున్నాడని, ఆ డబ్బును తిరిగి అడిగినందుకే ఆమెను హత్య చేశాడని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలోనే సాంకేతిక ఆధారాల సాయంతో అర్జున్ ఆచూకీని ఆగ్రాలో గుర్తించిన తెలంగాణ పోలీసులు, అతడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నిందితుడిని ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టులో హాజరుపరిచారు. అమెరికా అధికారుల అభ్యర్థన మేరకు నిందితుడిని దేశానికి అప్పగించే ప్రక్రియ కొనసాగుతోంది.

# 'మీ పేర్లు మేం చదవలేం' : చాయ్ తాగి – బిస్కెట్ తిని సాదాసీదాగా వెళ్లిపోయారు 'సర్

హైదరాబాద్ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల ముసాయిదా జాబితాపై గురువారం జరిగిన గ్రామ సభలు సాదాసీదాగా ముగిశాయి. ప్రధానంగా హైదరాబాద్ నగరంలో మొక్కుబడిగా సమావేశాలు నిర్వహించారు. ఎన్నికల సంఘం ఓటర్ల పేర్లను చదివి వినిపించాలని ఆదేశించినా కానీ ఏ ఒక్క పోలింగ్ కేంద్రంలోనూ అధికారులు ఓటరు జాబితా చదవ లేదు. అంతేకాదు కొన్ని సభల్లో ఫారాలను సైతం తీసుకుని రాలేదు. ఫొటోలు దిగి, చాయ్ తాగి, బిస్కెట్లు తిని వెళ్లిపోయారని పలు వురు ఆరోపిస్తున్నారు.20 పోలింగ్ కేంద్రాలను కలిపి ఒకేచోట : రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 36,353 పోలింగ్ కేంద్రాల పరిధిలో సభలను నిర్వహించారు. ఈ సమావేశాల్లో కొన్ని ప్రాంతాల్లో 6, 7, 8 ఫారాలను అసలు తీసుకురాలేదు. కొన్ని ప్రాంతాల్లో ఓటరు నమోదు, సవరణ పత్రాలనూ పంపిణీ చేసినప్పటికీ వాటి గురించి వివరించలేదు. నిరక్షరాస్యులు, ఓటరు జాబితాలో పేరు చూసుకోవడం తెలియని వారిని ఉద్దేశించి కేంద్ర ఎన్నికల సంఘం వార్డు సభల నిర్వహణకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చింది. అయితే సమావేశంలో పాల్గొన్న అధికారులు ఓటర్లతో మీ పేర్లు మేము చదవలేం, జాబితాలో మీ పేరును మీరే చూసుకోండని సమాధానమిచ్చారు. ఈ సమస్యకు అసలు కారణం 20 పోలింగ్? కేంద్రాలకు ఒకేచోట సమావేశం నిర్వహించటమేనని అంట ున్నారు.సం జాబితాలో ఓటర్ల చిక్కులు : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పలుచోట్ల వలస కార్మికుల ఓట్లను ఏఎస్‌డీడీ జాబితా కింద



తొలగించారు. వాటికి సంబంధించిన వివరాలను ఈ సమావేశంలో వెల్లడించారు. ఇక గ్రేటర్ హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓ వార్డు సభలో సమస్యలు ఎదురయ్యాయి. సుమారు 80 మంది ఓటర్లకు అన్–మ్యాపింగ్ కింద నోటీసులు వచ్చాయి. 'మేము ఎస్‌ఐఆర్–2002 వివరాలనే అందులో నమోదు చేశాం. యాప్‌లో సరిగా అప్‌లోడ్ చేయకపోవడం వల్లే మాకు నోటీసులు అందాయి' అని బాధితులు మొర పెట్టుకుంటున్నారు.పాతబస్తీలో మరీ దారుణం : గ్రేటర్? హైదరాబాద్?లోని మూడు జిల్లాల్లో 10 వేల కేంద్రాలు ఉన్నాయి. కానీ 500 ప్రాంతాల్లోనే సమావేశాలు జరిగాయి. ఆ సమావేశాలు కూడా రెండు, మూడు గంటలు మాత్రమే కొనసాగాయి. ఓటర్లకు ఫారాలు సరిగ్గా పంపిణీ చేయకుండా శుక్ర, శనివారాల నుంచి నోటీసులపై విచారణ ప్రారంభిస్తుండటం అధికారుల నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతోంది. హైదరాబాద్?లోని పాత బస్తీలో మాత్రం మరీ దారుణ పరిస్థితి ఏర్పడింది. అక్కడ నోటీసుల పంపిణీ మూడంకెలకు మించలేదు. ఈఆర్వోకు చూపించాల్సిన 12 ధ్రువపత్రాలు ఇవే : ఒకవేళ మీకు సర్? నోటీసులు వచ్చినట్లయితే ధ్రువీకరణ కోసం కింది 12 పత్రాల్లో ఏదైనా ఒకదాన్ని చూపించాలి.1) 01-07-1987 ముందు ప్రభుత్వ సంస్థలు, బ్యాంకులు, తపాలా కార్యాలయా లు, ఎల్ఐసీ, స్థానిక సంస్థలు జారీ చేసిన గుర్తింపు పత్రాలు2) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్‌యూ ఉద్యోగులు లేదా పెన్షనర్లకు జారీ చేసిన గుర్తింపు కార్డు లేదా పెన్షన్ చెల్లింపు ఉత్తర్వులు(పీపీవో)3) విదేశాంగ శాఖ జారీ చేసిన పాస్‌పోర్టు4) ప్రభుత్వం నిర్దేశించిన అధికారితో జారీ చేసిన బర్త్ సర్టిఫికెట్5) అటవీ హక్కుల ధ్రువీకరణ పత్రం6) క్యాస్ట్ సర్టిఫికెట్7) గుర్తింపు పొందిన బోర్డులు, విశ్వవిద్యాలయాలు జారీ చేసిన మెట్రిక్యులేషన్ (ఎస్?ఎస్?సీ) లేదా ఇతర విద్యార్హత పత్రాలు8) సంబంధిత అధికారి జారీ చేసిన శాశ్వత నివాస ధ్రువీకరణ 9) రాష్ట్ర ప్రభుత్వం లేదా స్థానిక సంస్థలు జారీ చేసిన కుటుంబ రిజిస్టర్ పత్రం10) ఆధార్ కార్డు (కమిషన్ నిర్దేశించిన నిబంధన లు వర్తిస్తాయి)11) ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా భూమి, ఇంటి కేటాయింపు ధ్రువీకరణ పత్రం12) జాతీయ పౌర పట్టిక (ఎన్ఆర్‌సీ) (అమలులో ఉంటే)

